# FORMATIVE ASSESSMENT - I (A.P) 6B

## CCE మోడల్

**సిలబస్**
1. స్వాతంత్ర్యపు జెండా
2. జారిన గుండె
3. త్యాగం (ఉపవాచకం)

**తెలుగు తరగతి - 6**

సమయం : 45 నిమిషాలు | మార్కులు : 20

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | వ్రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

**క్రింది పేరాను చదివి నాలుగు ప్రశ్నలు తయారుచేయండి.** **4 X 1 = 4 మా**

పూర్వం గంగానదీ తీరంలో 'ధర్మపురం' అనే గ్రామం ఉండేది. ఆ దేశపు రాజైన విక్రమార్కుడు దేశసంచారం చేస్తూ ఒకరోజు ఆ గ్రామం చేరుకొన్నాడు. గంగానదిలో స్నానం చేసి అక్కడి దేవతలను పూజించాడు. ఆ నదీతీరంలో ఒకచోట ఒక పండితుడు పురాణం చెపుతూంటే వింటూ కూర్చున్నాడు. ఇంతలో అక్కడికి ఒక స్త్రీ భోరున ఏడుస్తూ వచ్చింది. "నదిలో స్నానం చేస్తున్న నా భర్తను మొసలి పట్టుకొని నీటిలోకి లాక్కుపోతోంది. ఎవరైనా తొందరగా వచ్చి రక్షించండి. రక్షించండి! అంటూ కేకలు వేసింది. అప్పుడు సాహసవంతుడైన విక్రమార్కుడు నీటిలోకి దూకి, మొసలిని చంపి, అతన్ని కాపాడాడు.

అతడు విక్రమార్కుడికి నమస్కరించాడు. "అయ్యా! నువ్వు చాలా సాహసవంతుడవు, పరోపకార గుణం గలవాడివి. కనకనే నన్ను రక్షించావు. నేను నిరుపేదను. కృతజ్ఞతలు తెలపడం కంటే, నీకేమి ప్రత్యుపకారం చేయగలను?" అన్నాడు.

ప్రశ్నలు :

1. ............................................................
2. ............................................................
3. ............................................................
4. ............................................................

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత :**

**క్రింది ప్రశ్నలకు 2 / 3 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **2 X 2 = 4 మా.**

5. వృద్ధాశ్రమాలు నిర్వహించడం ఎందుకు జరుగుతున్నదో ఊహించి, కారణాలు రాయండి.
6. మన జెండా వీరుల నెత్తురు పంట అనడంలో కవి ఉద్దేశమేమిటి ?

S.R. PUBLICATIONS